నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 4 అక్టోబర్ 2023

WEDNESDAY, OCTOBER 4, 2023



**బతుకమ్మ కానుకలు** | పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, చిత్రంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి, కార్పొరేటర్లు

## హస్తకళలకు చేయూత

*బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో ఏర్పాటు చేసిన టీ - వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్‌ను మంగళవారం ప్రారంభించిన మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే బాల్క సుమన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు*



## ఆడపడుచులకు సర్కారు సారె

13 వరకు బతుకమ్మ చీరల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా 9,40,369 లబ్ధిదారులు

చీరలు పంపిణీ చేయనున్న ప్రజాప్రతినిధులు 12




## ఎనీడెస్క్ లింక్ పంపి ఖాతా ఖాళీ

ఎలక్ట్రిసిటీ బిల్ పెండింగ్ అని విశ్రాంత ఉద్యోగికి టోకరా IV

రూ.10 లక్షలు కొట్టేసిన సైబర్ చీటర్స్



## లైఫ్ ట్యాక్స్ వసూలులో.. హైదరాబాద్‌దే అగ్రస్థానం

గ్రేటర్‌లో గత ఆర్థిక సంవత్సరానికి రూ.1740 కోట్లు వసూలు

ఈసారి ఇప్పటి వరకు 1991 కోట్లు వసూలు IV

అందులో 812 కోట్లు నగరం నుంచే



# కాలుమోపిన మైనంపల్లి.. ఖతమైన కాంగ్రెస్

**మూకుమ్మడి రాజీనామాలతో మల్కాజిగిరి కాంగ్రెస్ ఖాళీ**

నందికంటి బాటలోనే పార్టీని వీడిన నియోజకవర్గ, డివిజన్ నాయకులు

బీసీ నేత శ్రీధర్‌ను వంచించారంటూ వెల్లువెత్తిన నిరసన

అసెంబ్లీ ఎన్నికల నగారా మోగకముందే కాంగ్రెస్ ఖాళీ అవుతున్నది. గ్రేటర్ హైదరాబాద్‌లో అసలే అంతంత మాత్రమే ఉన్న హస్తం పార్టీ పరిస్థితి ప్యారాచూట్ నేతలతో మరింత కుదేలవుతున్నది. ముఖ్యంగా మైనంపల్లి హన్మంతరావు రాకతో ఇప్పటికే మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పగా.. అందుకు కొనసాగింపుగా మంగళవారం పెద్ద ఎత్తున మల్కాజిగిరి కాంగ్రెస్ నేతలు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు న్యాయం జరగదని తేలిపోయిందని మండిపడ్డారు. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి వెంట ఒకరిద్దరు మాత్రమే వెళ్లగా.. చేరిన కాంగ్రెస్‌లో క్యాడర్ ఖాళీ కావడంతో ఆయన పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైందనే అంతర్మథనంలో అనుచరులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)/మల్కాజిగిరి**

సెంటర్ స్ప్రెడ్‌లో..

# స్కూళ్లలో బ్రేక్‌ఫాస్ట్ ఎల్లుండి నుంచే..

ప్రతి నియోజకవర్గం నుంచి ఒక స్కూల్‌లో కార్యక్రమం

ఏర్పాట్లు చేయాలని అధికారులకు కమిషనర్ రొనాల్డ్ రాస్ ఆదేశాలు




సిటీబ్యూరో, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 6వ తేదీ నుంచి అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, జోనల్ కమిషనర్లతో మంగళవారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఒక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారుల సహకారంతో ఎంపిక చేసి అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించాలని కమిషనర్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో అక్షయపాత్ర, ఇతర ట్రస్ట్‌ల భాగస్వామ్యంతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.